PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :132 | పేజీలు : 8 | వెల రూ.5 | ఆదివారం. 24.05.2026
ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated by All Districts of Telangana and Andhra Pradesh




### ఇకపై జూనియర్ కళాశాలల్లోనూ

# మధ్యాహ్న భోజన పథకం

ప్రభాత సూర్యుడుహైదరాబాద్:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ (కేబినెట్) సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వ పాఠశాలలకే పరిమితమైన మధ్యాహ్న భోజన పథకాన్ని, ఇకపై ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనూ (ఇంటర్మీడియట్ విద్యార్థులకు) అమలు చేసేందుకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. మధ్యాహ్న భోజనంతో పాటు విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలనే సంకల్పంతో మరో అద్భుతమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం వేళల్లో హెల్తీ బ్రేక్ఫాస్ట్ (అల్పాహారం), అలాగే పాల పంపిణీ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు ఈ నిర్ణయం ఎంతో మేలు చేకూర్చనుంది. మధ్యాహ్న భోజనం, ఉదయం అల్పాహారం వంటి సదుపాయాల వల్ల డ్రాపౌట్స్ (మధ్యలోనే చదువు ఆపేయడం) తగ్గి, హాజరు శాతం మరింత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# యాదాద్రి క్షేత్రంలో ఆధ్యాత్మిక శోభ..

### ప్రత్యేక పూజలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి





ప్రభాత సూర్యుడు: యాదాద్రి భువనగిరి:
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పుణ్యక్షేత్రం శనివారం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. వేద మంత్రోచ్చారణ, మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించిన వేద పాఠశాల భూమి పూజ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి యాదగిరిగుట్ట పెద్దగుట్ట పైకి చేరుకొని సంప్రదాయ దుస్తులు ధరించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి ఆధ్వర్యంలో వేద పాఠశాలకు శంకుస్థాపన కార్య క్రమం అత్యంత వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ చేశారు.
(మిగతా 3లో..)

# ఊరిస్తూ ఊడ్చేస్తున్నారు..

### కాక్రోచ్ పార్టీ పేరుతో భారీ మోసం..
### క్షణంలో బ్యాంకు ఖాతాలన్నీ ఖాళీ




పంజాబ్:ప్రభాత సూర్యుడు
దేశ రాజకీయాల్లో కాక్రోచ్ జనతా పార్టీ సంచలనంగా మారింది. ఇప్పుడు ఎక్కడ చూసిన ఈ పేరు మార్మోగుతోంది. సోషల్ మీడియాలో పుట్టుకొచ్చిన ఈ పార్టీ దేశవిదేశాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. (మిగతా 3లో..)

# వడదెబ్బతో 16 మంది మృతి..

## కలెక్టర్లకు మంత్రి పొంగులేటి అత్యవసర ఆదేశాలు

ప్రభాత సూర్యుడు హైదరాబాద్: రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. వచ్చే మూడు రోజుల్లో వడగాల్పుల ప్రభావం మరింత పెరగనుందని ఐఎండీ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, తీవ్ర వడగాల్పుల పరిస్థితుల నేపథ్యంలో మంత్రి శనివారం సచివాలయంలో ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా హీట్ వేవ్ పరిస్థితులపై జిల్లాల వారీగా నివేదికలను పరిశీలించి, ప్రజల




ప్రాణ రక్షణకు అత్యంత ప్రాధాన్యతతో పనిచేయాలని అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
(మిగతా 3లో..)

# సీఏలు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



ప్రభాత సూర్యుడు:హైదరాబాద్:
ప్రస్తుతం మనకి ఎదురయ్యే కఠిన సవాళ్లను అధిగమిస్తేనే భవిష్యత్‌లోని సవాళ్లను ఎదుర్కోగలమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం గచ్చిబౌలిలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో నిర్వహించిన ఐసీఏఐ కాన్వకేషన్ కు ఆయన (మిగతా 3లో..)

# బీఆర్ఎస్ బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ సాగనివ్వం..

### హరీశ్ రావు వ్యాఖ్యలపై శ్రీధర్ బాబు ఎటాక్

ప్రభాత సూర్యుడుహైదరాబాద్:



మా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని బీఆర్ఎస్ అడ్డుకుంటూ బ్లాక్ మెయిలింగ్ పాలిటిక్స్ చేయాలని బీఆర్ఎస్ యత్నిస్తోందని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. మా ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని, విమర్శలు ప్రధాన అంశంగా మందుకు వెళ్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సీఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. తాము తిరిగి అధికారంలోకి వస్తే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామని మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. హరీశ్ రావు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలా వద్దా హరీశ్ రావు చెప్పాలన్నారు. యువతకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వం ఆలోచిస్తుంటే బీఆర్ఎస్ మాత్రం అడ్డుకోవాలని చూస్తోందన్నారు. జంట నగరాలకు సంబంధించిన మెట్రోను విస్తరించాలనుకుంటే అడ్డుకుంటున్నారు. శంషాబాద్ కు మెట్రో విస్తరించాలని ప్రభుత్వం ఆలోచిస్తుంటే అడ్డుకుంటున్నారని దుయ్యబట్టారు. యువతకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని స్పష్టం చేశారు.

**ప్రతిపక్షంలోనూ నష్టం చేస్తారా?:**
మూసీ ప్రక్షాళన చేయాలని మేము ప్రయత్నిస్తే బీఆర్ఎస్ దాని మిత్రపక్షం బీజేపీ అడ్డగోలుగా మాట్లాడుతూ అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని శ్రీధర్ బాబు ఆరోపించారు. ప్రతిపక్షాల ఆటంకాలతో ప్రజలకు నష్టం అన్నారు.


# మోడీ 3.0 పాలనలో అత్యధిక లబ్ది ఏపీకే..

### బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు



ప్రభాత సూర్యుడు: అమరావతి:
తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. మోడీ 3.0 పాలనలో దక్షిణ భారతదేశంలో కేంద్రం నుండి అత్యధిక ప్రయోజనాలు పొందుతున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. అందులో భాగంగా గత రెండేళ్లలో రూ.3 లక్షల కోట్లకుపైగా ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు చేసుకోగలిగామని, కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉండటంవల్లే ఇది సాధ్యమైందన్నారు.
(మిగతా 3లో..)

# బక్రీద్ సెలవు మార్పు..



ప్రభాత సూర్యుడు:హైదరాబాద్:
తెలంగాణ ప్రభుత్వం బక్రీద్ పండగ సెలవుదినాన్ని మారుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పాత క్యాలెండర్ ప్రకారం మే 27, 2026 బుధవారం ఇవ్వాల్సిన బక్రీద్ సెలవును మే 28, 2026 గురువారం నాటికి మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మైనారిటీ సంక్షేమ శాఖల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, సిఫార్సులను పరిశీలించిన ప్రభుత్వం ఈ మార్పును ఖరారు చేసింది. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్, 1881 ప్రకారం మే 28వ తేదీని సాధారణ సెలవు దినంగా ప్రకటిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు పేరుతో ఉత్తర్వులు విడుదలయ్యాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, బ్యాంకులకు ఈ మార్పు వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేశారు.

# చిన్నారుల మిస్సింగ్ కేసులపై కిడ్నాప్ ఎఫ్ఐఆర్..

### సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు

ఢిల్లీ: ప్రభాత సూర్యుడు
దేశంలో చిన్నపిల్లల మిస్సింగ్ కేసులు పెరగడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మిస్సింగ్ కేసులను కిడ్నాప్ కేసులుగా నమోదు చేసి వెంటనే దర్యాప్తు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. తమిళనాడులోని 2011 నాటి ఘటనపై దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ ఆదేశాలను జారీ చేసింది. పిల్లలు అదృశ్యం,



(మిగతా 3లో..)

# చిన్నారుల మిస్సింగ్ కేసులపై కిడ్నాప్ ఎఫ్ఐఆర్..

(మొదటి పేజీ తరువాయి)

ఈ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దొరికిన పిల్లలకు ఆధార్ నమోదు, ధ్రువీకరణ తప్పనిసరిగా ఇవ్వాలని స్పష్టం చేసింది. ఇప్పటి వరకు కనిపించకుండా పోయిన పిల్లల సంఖ్య 47 వేలు ఉ ందని ఆందోళన వ్యక్తం చేసింది. పిల్లల అక్రమ రవాణా, మిస్సింగ్, మహిళలకు సంబంధించిన కేసుల కోసం ప్రత్యేకంగా పోర్టల్ రూపొందించాలని సుప్రీంకోర్టు సూచించింది. కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా 'అఖిల భారత పోలీస్ గ్రిడ్' ఏర్పాటు చేయాలని ఆదేశించింది. చాలా రాష్ట్రాల్లో ఏహెచ్‌సీయూలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయని అవి సక్రమంగా పని చేయడం లేదని అసహనం వ్యక్తం చేసింది. చెన్నైకి చెందిన ఓ మైనర్ బాలిక 2011 అదృశ్యమైంది. ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు కొనసాగుతోంది. పలు దర్యాప్తు సంస్థలు విచారణ జరిపినా అమ్మాయి జాడ దొరకలేదు.

# సీఏలు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఏ గ్రాడ్యుయేట్లకు కీలక సందేశాన్ని ఇచ్చారు. ఏ కష్టాన్నైనా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో సీఏల పాత్ర చాలా కీలకమని పేర్కొన్నారు. ట్యాక్స్ లు, జీఎస్టీ, వ్యాపారాల విస్తరణల్లో సీఏల అవసరం చాలా ఉందన్నారు. సీఏలు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని, వ్యాపారాలను బలోపేతం చేసేవారిగా కూడా ఉండాలని సూచించారు. దేశ అభివృద్ధిలో సీఏల పాత్ర ఎంతో కీలకమని గుర్తుచేశారు. పిల్లల ఎదుగుదల కోసం తమ తల్లిదండ్రులు చేసిన త్యాగాలను ఎప్పటికీ మరువద్దని కేటీఆర్ కోరారు. అనంతరం సీఏ గ్రాడ్యుయేట్లకు సర్టిఫికెట్లు అందజేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఆయన ఎక్స్ లో షేర్ చేశారు.

# ఊరిస్తూ ఊడ్చేస్తున్నారు..

(మొదటి పేజీ తరువాయి)

యువతని ఇట్టే ఆకర్శిస్తున్న ఈ పార్టీ పేరుతో తాజాగా భారీ మోసం వెలుగు చూడటం కలకలం రేపుతోంది. దేశ రాజకీయాల్లో ఒక్కసారిగా వేవ్ క్రియేట్ చేసిన ఈ కాక్రోచ్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసిన సైబర్ నేరగాళ్లు సరికొత్త ఎత్తుగడ వేశారు. కాక్రోచ్ జనతా పార్టీ పేరుతో ఫేక్ డిజిటల్ ఆర్గనైజేషన్ ముసుగులో జనాలను లూటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. పంజాబ్ లోని లూథియానాలో ఈ భారీ మోసం వెలుగు చూసింది. కాక్రోచ్ జనతా పార్టీ పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజల ఫోన్లలోకి లింకులు పంపిస్తున్నారు. ఇది నిజం అని నమ్మి ఆ లింకులను ఒక్క క్లిక్ తో బ్యాంకు ఖాతాలన్నీ ఖాళీ అవుతున్నాయి. దీంతో అధికారులు ఇలాంటి నకిలీ లింకుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

**ఊరిస్తూ ఊడ్చేస్తున్నారు:**

ప్రస్తుతం కాక్రోచ్ జనతా పార్టీ మోస్ట్ పాపులర్‌గా మారడంతో దేశవ్యాప్తంగా యువత ఈ పేరు చెబితే వైబ్రేట్ అవుతున్నారు. అయితే ఈ పరిస్థితిని తమకు అనుకూలంగా మలచుకునేందుకు కేటుగాళ్లు రకరకాల ఎత్తుగడలు వేస్తున్నారు. కాక్రోచ్ పార్టీలో మెంబర్ షిప్ కావాలంటే ఈ లింక్‌పై క్లిక్ చేయాలంటూ లింకులు పంపిస్తున్నారు. పొరపాటున ఈ లింక్?పై క్లిక్ చేస్తే క్షణాల్లో బ్యాంకు ఖాతాలు ఖాళీ అవుతున్నాయి. మొబైల్ ఫోన్లు హ్యాక్ అవుతున్నాయి. దీంతో అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# ఇండియా కూటమి కాదు.. ఇక కాంగ్రెస్సే..

**జగ్గారెడ్డి సెన్సేషనల్ కామెంట్స్**



ప్రభాత సూర్యుడు హైదరాబాద్: భగవంతుడి పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతూ, మతం పేరుతో సీట్లు గెలిచి అధికారం కాపాడుకుంటోందని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి బీజేపీపై విమర్శలు గుప్పించారు. ఈ దేశ ప్రజలకు అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగమే రక్షణ కవచం అని ఈ కవచాన్ని తొలగించాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. శనివారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన ఆయన రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న కుట్రనే రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరాన్ని ఆయన చెబుతున్నారన్నారు. రాజ్యాంగం విషయంలో రాహుల్ గాంధీ లేవనెత్తిన అంశాలు కీలకమైనవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ఓటు చోరీపై రాహుల్ గాంధీ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు.

**ఇండియా కూటమి కాదు కాంగ్రెస్సే:**

ఐటీ సంస్కరణలకు బీజం వేసింది రాజీవ్ గాంధీ అన్నారు. మరి మోడీ ఏం చేశారో బీజేపీ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. పేదవాళ్ల కోసం ఉపాధి హామీ పథకం తెచ్చింది కాంగ్రెసేనన్నారు. బీజేపీ నేతలు చరిత్ర తెలియకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. హామీ ఇచ్చినట్లు తెలంగాణను ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చేది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. ఓటు ఒకరికి వేసి మొక్కితే దేవుడు కూడా ఏమి చేయలేదన్నారు. విభజన హామీలు నెరవేరాలంటే తెలంగాణ, ఏపీలో ఇండియా కూటమిలు కాదని నేరుగా కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని డిమాండ్ చేశఆరు. కాక్రోచ్ పార్టీ ఇప్పుడే మొదలైందని వారి ఉద్దేశం పూర్తిగా బయటపడాల్సి ఉందన్నారు.

# కేబినెట్ విస్తరణలో పీసీసీకి సంబంధం లేదు..

**మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు**



ప్రభాత సూర్యుడు: హైదరాబాద్: కేబినెట్ విస్తరణతో పీసీసీకి సంబంధంలేదని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. మీడియా చిట్ చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీని హరీష్‌రావు రద్దు చేస్తామంటున్నారని, బీఆర్ఎస్ వచ్చేది లేదు.. రద్దు చేసేది లేదని అన్నారు. ఫ్యూచర్ సిటీ రాష్ట్రానికి తలమానికం అంటూ కొనియాడారు. ట్రాఫిక్ సమస్యతో హైదరాబాద్‌లో నరకం కనిపిస్తోందని, అందుకే అన్ని హంగులతో ఫ్యూచర్ సిటీ ప్లాన్ చేశామన్నారు. తెలంగాణకు కేంద్రం మొండి చేయి చూపిస్తోందని వ్యాఖ్యానించారు. మోడీ వచ్చి అరకొర నిధులు ఇచ్చి వెళ్లారని, కొత్త రాష్ట్రాన్ని ఆదుకోవాలనే ఆలోచన మోడీకి లేదని చెప్పారు. ఓటు హక్కు కాలరాసే ప్రయత్నం బీజేపీ చేస్తోందని ఆ ప్రయత్నాన్ని అడ్డుకుంటామన్నారు. బెంగాల్‌లో 93 లక్షల ఓట్లు తొలగించి, 31 లక్షల ఓట్లు చేర్చారని ఆరోపించారు. ప్రభుత్వం మారింది 31 లక్షల ఓట్లతోనేనని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి అబద్ధాలు చెప్పాల్సిన అవసరం లేదని, కేటీఆర్ దగ్గర ఉన్న లెక్కలు తప్పని అన్నారు. రాష్ట్రంలో పంట దిగుబడి పెరిగిందని అందుకే కొనుగోలులో కొంత ఆలస్యం అవుతోందని స్పష్టం చేశారు.

# యాదాద్రి క్షేత్రంలో ఆధ్యాత్మిక శోభ..

(మొదటి పేజీ తరువాయి)

యాదగిరిగుట్ట క్షేత్రాన్ని దేశంలోనే ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కొండ సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆడ్లూరి లక్ష్మణ్, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యేలు, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్ రావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, దేవస్థానం అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట అభివృద్ధికి భారీ పనులు...**

యాదగిరిగుట్ట దేవస్థాన అభివృద్ధిలో భాగంగా సీఎం పలు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ.43.80 కోట్లతో వేద పాఠశాల నిర్మాణం, రూ.9.87 కోట్లతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం నిర్మాణం, రూ.1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గానికి పైకప్పు నిర్మాణం, రూ.1.35 కోట్లతో రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణం, రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాళ్లు, దీక్షాపరులు సదనం నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పనులు పూర్తయితే యాదగిరిగుట్టకు వచ్చే భక్తులకు మరింత సౌకర్యాలు కలగనున్నాయని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా వేద పాఠశాల నిర్మాణం ద్వారా వేద విద్యాభివృద్ధికి మరింత ప్రాధాన్యం లభిస్తుందని తెలిపారు.

**పూర్ణకుంభ స్వాగతంతో స్వామివారి దర్శనం..**

పెద్దగుట్ట పై భూమి పూజ కార్యక్రమం ముగిసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి కొండపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి కొండపైకి చేరుకున్నారు. తూర్పు రాజగోపురం మార్గంగా ఆలయంలోకి చేరుకున్న సీఎంకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద ఆశీర్వచనాలు మధ్య సీఎం ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో తీర్థప్రసాదాలు అందజేశారు.

**సీఎం పర్యటనలో సమన్వయ లోపం?**

అయితే సీఎం పర్యటనలో స్వల్ప సమన్వయ లోపం చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. అధికారిక షెడ్యూల్ ప్రకారం కొండ కింద ఏర్పాటు చేసిన హెలిపాడ్‌లో సీఎం హెలికాప్టర్ దిగాల్సి ఉండగా, కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు అక్కడే సీఎం రాక కోసం ఎదురు చూశారు. అయితే అనూహ్యంగా సీఎం హెలికాప్టర్ టెంపుల్ సిటీ పైన ఉన్న హెలిపాడ్‌లో దిగింది. అక్కడ అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరూ లేకపోవడంతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు దాదాపు పది నిమిషాలకు పైగా హెలికాప్టర్‌లోనే వేచి ఉన్నారు. అనంతరం అధికారులు అక్కడికి చేరుకొని సీఎంకు స్వాగతం పలికారు. ఈ ఘటన కార్యక్రమంలో కొంతసేపు చర్చనీయాంశంగా మారింది.

**రెండు గంటలకు పైగా యాదగిరిగుట్టలో సీఎం..**

సీఎం రేవంత్ రెడ్డి రెండు గంటలకు పైగా యాదగిరిగుట్టలో గడిపారు. ఉదయం 08: 42 గంటలకు పెద్దగుట్ట మీద ఉన్న హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. 09. 23 కు వేద పాఠశాల శంకుస్థాపన స్థలం వద్దకు చేరుకొని, 9:37 గంటలకు ముహూర్తం ప్రకారం శంకుస్థాపన నిర్వహించారు. 9: 41 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన ఐదు అభివృద్ధి పనులకు సంబంధించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. 09: 44 గంటలకు పూజ స్థలి వద్ద కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. 09 : 52 గంటలకు కాన్వాయ్ ద్వారా పెద్దగుట్ట నుంచి యాదగిరిగుట్ట ప్రధానాలయానికి వెళ్లి దర్శనం చేసుకున్నారు. దర్శనం అనంతరం 10:56 కు హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ కు వెళ్ళిపోయారు.

# వడదెబ్బతో 16 మంది మృతి..

(మొదటి పేజీ తరువాయి)

**16 మంది మృత్యువాత:**

రాష్ట్రంలో జిల్లాల కలెక్టర్ల నివేదిక ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నలుగురు, వరంగల్ అర్బన్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో ముగ్గురు చొప్పున జోగులాంబ గద్వాల్, రంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఒక్కరు చొప్పున ఏడు జిల్లాల్లో 16 మంది వడదెబ్బతో మృతి చెందారని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు వడదెబ్బ మృతు కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయిల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని ఇందుకు సంబంధించిన ప్రక్రియను త్వరిత గతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఎండల తీవ్రత అసాధారణ స్థాయికి చేరుకుంటోంది. తీవ్రస్థాయి ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వడగాల్పుల తీవ్రత మరింత పెరిగింది. ఇలాంటి సమయంలో ప్రభుత్వ యంత్రాంగంఅప్రమత్తంగాఉండాలనిప్రజల ప్రాణాల రక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావుండకూడదని స్పష్టం చేశారు.

**అప్రమత్తం చేయండి:**

రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న మండలాలు, గ్రామాలను ప్రత్యేకంగా గుర్తించి అక్కడి ప్రజలకు ముందస్తు హెచ్చరికలు పంపాలని మీడియా, సోషల్ మీడియా, గ్రామస్థాయి ప్రకటనల ద్వారా ఎండలపై అప్రమత్తత కల్పించాలని ప్రజలకు అవసరమైన సమాచారం ప్రతి గంటకు చేరేలా చర్యలు తీసుకోవాలని అని అధికారులను ఆదేశించారు. బస్ స్టాండ్లు, మార్కెట్లు, ప్రధాన రహదారులు, కార్మికులు ఎక్కువగా పనిచేసే ప్రాంతాలు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే చోట్ల చల్లని తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి. ఒక్క ప్రాణం కూడా ఎండల కారణంగా ప్రమాదంలో పడకూడదని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు రావొద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కూలీలు, నిర్మాణ కార్మికులు, రోడ్లపై పనిచేసే కార్మికులకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి జిల్లా కలెక్టర్ హీట్ వేవ్ పరిస్థితులను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని మండల స్థాయి అధికారుల నుంచి గ్రామస్థాయి సిబ్బంది వరకు అందరూ ఫీల్డ్‌లో ఉండాలని ఎండదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స అందించేలా అత్యవసర వైద్య సేవలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.

**పక్షులు, జంతువులకు తాగునీరు ఏర్పాటు:**

మనుషుల ప్రాణాలతో పాటు జీవరాశుల సంరక్షణ కూడా మన బాధ్యతేనని గ్రామాలు, పట్టణాల్లో నీటి తొట్టెలు, మట్టి కుండల ద్వారా పక్షులు, జంతువులకు తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భద్రత కోసం అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతోందని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ సూచనలు తప్పనిసరిగా పాటించాలని పొంగులేటి కోరారు. వాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం ఈనెల 26వరకు కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి,ములుగు, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో ఎండ తీవ్రత, తీవ్రమైన ఉష్ణోగ్రతలు మరియు వడగాల్పులు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని ఈ జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉ ంటూ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

# మోడీ 3.0 పాలనలో అత్యధిక లబ్ధి ఏపీకే..

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ అభివృద్ధి కోసం సైతం మోడీ ప్రభుత్వం గత 12 ఏళ్లలో 12 లక్షల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు సైతం డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలనే భావనలో ఉన్నారని తెలిపారు. శనివారం ఉ దయం ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా గుంతకల్ రైల్వే ఆఫీసర్స్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన 'రోజ్ గార్" మేళా కార్యక్రమానికి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా 120 మంది అభ్యర్థులు ఉద్యోగ అపాయిట్ మెంట్ లెటర్లను అందుకున్నారు.

**హేళన చేసినా పట్టించుకోలేదు:**

10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలనే లక్ష్యంతో 2022 అక్టోబర్ 22న రోజ్‌గార్ మేళాను ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించినప్పుడు ఇది జరిగే పనేనా? అని చాలా మంది హేళన చేశారని వాటిని పట్టించుకోకుండా అవినీతి, పైరవీలు, దళారుల ప్రమేయం లేకుండా ఇప్పటి వరకు 11 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశారని ఇది మోడీ కమిట్ మెంట్?కు నిదర్శనం అన్నారు. 19వ విడత ద్వారా 47 ప్రాంతాల్లో రోజ్ గార్ మేళా ద్వారా మరో 51 వేల ఉద్యోగాల భర్తీ చేసి నియామక పత్రాలు అందించామన్నారు. గతంలో లీకేజీలు, పైరవీలకు, దళారుల ప్రమేయంతో ఉద్యోగాలిచ్చేవారు. మోడీ మెరిట్ ఆధారంగా అర్హులైన వారినే ఉద్యోగాలు వరిస్తున్నాయని చెప్పారు. రోజ్ గార్ మేళాను నిరంతరం కొనసాగించాలని భావిస్తున్నామని, కర్మయోగి పోర్టల్ ద్వారా కొత్తగా ఉద్యోగాలు పొందిన వారంతా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కోరుతున్నానన్నారు.

**తెలంగాణలో నిరుద్యోగ మార్చ్ నిర్వహించాం:**

గతంలో నేను ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణలోని పెద్ద ఎత్తున నిరుద్యోగులతో కలిసి 'నిరుద్యోగ మార్చ్' నిర్వహించిన సంగతి బండి సంజయ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. హైదరాబాద్ సిటీ సెంట్రల్ లైబ్రరీకి వెళ్లానని అక్కడ నిరుద్యోగులు పడుతున్న కష్టాలను కళ్లారా చూశానన్నారు.. రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలిచ్చే పరిస్థితి లేదని కేంద్రం మాత్రం క్రమం తప్పకుండా నిరంతరం ఉద్యోగాలను భర్తీ చేస్తోందన్నారు. మీరంతా సగర్వంగా గల్లా ఎగరేసుకుని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలుగా బతకాలన్నారు. పైరవీల్లేకుండా మీరు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అవినీతికి తావులేకుండా నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలని పిలుపు నిచ్చారు. క్రియేటివితో ఆలోచించి మీరు చేస్తున్న ఉద్యోగం ద్వారా ప్రజలకు మరింత సేవలందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

**సప్తసూత్రాలు పాటించాలి**

అమెరికా ఇరాన్, రష్యా ఉక్రెయిన్ యుద్ధం వల్ల ప్రపంచమంతా సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. భారత్ దేశం సుస్థిరంగా ఉ ండాలంటే ప్రధాని నరేంద్రమోడీ సూచించిన సప్తసూత్రాలను కచ్చితంగా పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సప్తసూత్రాలను పాటిస్తూ మీరే చేసే పొదుపు... ఈ దేశ భవితకు మలుపు కానుందని చెప్పారు. దేశ సరిహద్దుల్లో ఎండ, వాన, మంచు తుఫాన్లను తట్టుకుని సేవ చేస్తున్న జవాన్లు ఎంత గొప్ప వారో... సప్త సూత్రాలను పాటించే వారు అంతే గొప్ప వారన్నారు. 1965లో 50 రోజులపాటు ఇండియా పాకిస్తాన్ యుద్ధం... దేశంలో ఆర్థిక, ఆహార సంక్షోభం... "ప్రతి రోజు ఒక పూట తిండి మానేయండి లేదా ఒక్క పూట ఉపవాసం ఉండండి"అని పిలుపుకు అద్భుత స్పందన వచ్చింది. జై జవాన్ జై కిసాన్ నినాదంతో సైన్యం పరంగా ధ్రుఢంగా నిలిచింది. హరిత విప్లవం వైపు వేగంగా అడుగులు పడి ఆహార ధాన్యాల కొరత లేకుండా చేసుకోగలిగాం. దీనిని ద్రుష్టిలో ఉ ంచుకుని మోదీగారి సప్త సూత్రాలను పాటించండి. విదేశీ వస్త్రాలను కొనకండి. స్వదేశీ వస్త్రాలకు ప్రాధాన్యత ఇవ్వండి. క్రియేటివితో ఆలోచించి దేశాన్ని సుసంపన్నంగా మార్చండి. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో తెలుగు ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరుతున్నా..

**తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని..**

దేశంలోని అన్ని రాష్ట్రాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలన్నదే మోడీ లక్ష్యం అని అందుకోసం నిరంతరం కష్టపడుతున్నారని చెప్పారు. అందులో భాగంగా మోడీకి తెలుగు రాష్ట్రాలంటే ప్రత్యేకమైన అభిమానం ఉందని యూసీఎఫ్ కింద ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు 7 వేల 766 కోట్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు.




# తారక్ జగమొండి..ఎంత మొండోడు అంటే!




ఈ లుక్ వెనుక ఉన్న అసలైన కష్టాన్ని, తారక్‌లోని జగమొండితనాన్ని దర్శకుడు ప్రశాంత్ నీల్ తాజాగా పంచుకున్నారు. పాత్రల కోసం ప్రాణం పెట్టే నటులు చాలా మందే ఉంటారు. కానీ దర్శకుడు అనుకున్న విజన్‌ను స్క్రీన్‌పై తీసుకురావడం కోసం శరీరాన్ని సైతం మైనంలా కరిగించే నటులు కొందరే ఉంటారు. ఆ కోవకే చెందుతారు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న -డ్రాగన్- సినిమా టీజర్‌లో తారక్ సరికొత్త మేకోవర్ చూసి అభిమానులు ఫిదా అయిపోయారు. ఈ లుక్ వెనుక ఉన్న అసలైన కష్టాన్ని, తారక్‌లోని జగమొండితనాన్ని దర్శకుడు ప్రశాంత్ నీల్ తాజాగా పంచుకున్నారు. సాధారణంగా ప్రశాంత్ నీల్ సినిమాల్లో హీరోల క్యారెక్టరైజేషన్ పవర్‌ఫుల్‌గా, రఫ్‌గా ఉంటుంది. ఈ సినిమా కథా నేపథ్యం ప్రకారం తారక్ లుక్ మరింత షార్ప్‌గా, స్లిమ్‌గా ఉండాలని నీల్ భావించారు. ఇందులో భాగంగానే ఎన్టీఆర్‌ను కొంచెం బరువు తగ్గాల్సిందిగా కోరారు నీల్. దర్శకుడు ఒక మాట అడగడమే ఆలస్యం.. తారక్ దాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. తన పాత్రకు వంద శాతం న్యాయం చేయాలనే పట్టుదలతో రంగంలోకి దిగారు. పాత్ర కోసం తారక్ పడ్డ కష్టం అంతా ఇంతా కాదు. కఠినమైన డైట్ నియమాలను పాటిస్తూ, జిమ్‌లో గంటల తరబడి శ్రమించారు. నాలుగు నెలల స్వల్ప వ్యవధిలోనే ఏకంగా 15 కిలోల బరువు తగ్గి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ క్రమంలో ఆయన చూపించిన అంకితభావం, క్రమశిక్షణ చూసి చిత్ర యూనిట్ ముక్కున వేలేసుకుంది. డ్రాగన్ టీజర్‌లో కనిపిస్తున్న ఆ షార్ప్ లుక్, ఎనర్జీ వెనుక నాలుగు నెలల సుదీర్ఘ నిరంతర శ్రమ దాగి ఉందనే విషయం వివరాలతో స్పష్టమవుతోంది. ట్అయితే తారక్ ఈ స్థాయిలో బరువు తగ్గడం వెనుక మరో ఆసక్తికర విషయాన్ని కూడా ప్రశాంత్ నీల్ పంచుకున్నారు. క్యారెక్టర్ డిమాండ్ మేరకు తారక్ బాగా స్లిమ్‌గా మారిపోవడంతో? ఆయన వ్యక్తిగత స్టాఫ్‌తో పాటు కొందరు అభిమానులు కూడా లోలోపల దర్శకుడిని తిట్టుకున్నారట. అంతలా ఉన్న హీరోను ఇలా మార్చేశారేంటి అని వారు భావించారట. కానీ ఇప్పుడు స్క్రీన్‌పై తారక్ లుక్‌కు వస్తోన్న భారీ రెస్పాన్స్ చూశాక ఆ తిట్లే ప్రశంసలుగా మారిపోయాయని నీల్ నవ్వేసారు. నటుడిగా ఎన్టీఆర్ ప్రతిభ గురించి అందరికీ తెలిసిందే. కానీ క్యారెక్టర్ కోసం ఇంతలా కష్టపడే మొండి నటుడిని తాను ఎక్కడా చూడలేదని ప్రశాంత్ నీల్ తారక్‌పై ప్రశంసల వర్షం కురిపించారు.

# చిరు టైమింగ్.. బండ్ల గణేష్, పవన్ లకి ఒకేసారి సెటైర్!



మెగాస్టార్ చిరంజీవి హీరోగా భారీ సినిమా తన కెరీర్ 158వ సినిమా ఇటీవల గ్రాండ్ గా లాంచ్ చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ సినిమా ముహూర్త కార్యక్రమం నుంచి వచ్చిన కొన్ని విజువల్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. అయితే ఈ ఈవెంట్ లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, తన వీరాభిమాని అలాగే నిర్మాత బండ్ల గణేష్ లు హాజరైన సంగతి అందరికీ తెలిసిందే.అయితే వీరి ఇద్దరిపై మెగాస్టార్ తన మార్కు చమత్కారం తో వేసిన సెటైర్ వైరల్ గా మారింది ఫ్యాన్స్ లో. బండ్ల, పవన్ లు మాట్లాడుతుంటే దేవుడుకి భక్తుడికి మధ్యలో నేనెందుకు అంటూ ఇన్స్టంట్ కామెడీ టైమింగ్ తో చెప్పడం ఇప్పుడు ఫ్యాన్స్ లో భళే వైరల్ గా మారింది. దీనితో ఈ క్లిప్ సోషల్ మీడియాలలో చక్కర్లు కొడుతోంది.

# రౌడీ జనార్ధన' కోసం మరో టెక్నీషియన్.. ఎవరంటే..?




రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'రౌడీ జనార్ధన' ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. రవి కిరణ్ కోలా దర్శకత్వంలో, స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మాణంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ డ్రామాకు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది.

ఈ సినిమాకు మొదట క్రిస్టో జేవియర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా ఎంపికవ్వగా, ఇప్పుడు ఆయనతో పాటు 'టాక్సిక్' ఫేమ్ విశాల్ మిశ్రా కూడా టీమ్‌లోకి చేరాడు. విశాల్ మిశ్రా పాటలకు మ్యూజిక్ సమకూర్చనుండగా క్రిస్టో జేవియర్ బీజీఎం పై వర్క్ చేయనున్నాడు. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న

ఈ ఆల్బమ్ ప్రేక్షకులకు ఒక సరికొత్త మ్యూజికల్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తుందని చిత్రబృందం నమ్ముతోంది. ఇంటెన్స్ రూరల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న

ఈ చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది.

ఈ సినిమాను ఈ ఏడాది డిసెంబర్లో భారీ స్థాయిలో థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# మహేష్ సోషల్ మీడియా.. తమన్నా అలా ప్లాన్ చేసిందేంటి?





ఇందులో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా చేసిన కామెంట్స్ మరోసారి నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. స్టార్ హీరోల వ్యక్తిగత జీవితం గురించి అభిమానుల్లో ఎప్పుడూ ఆసక్తి ఉంటుంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఎవరెంత యాక్టివ్ గా ఉంటారు.. ఎలాంటి పోస్టులు పెడతారనే విషయాలు తరచూ చర్చకు వస్తుంటాయి. అలాంటి సమయంలో ఇప్పుడు ఒక త్రో బ్యాక్ వీడియో మళ్లీ వైరల్ అవుతోంది. ఇందులో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా చేసిన కామెంట్స్ మరోసారి నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. కొన్నేళ్ల క్రితం ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహాలో స్టార్ హీరోయిన్ సమంత హోస్ట్ గా నిర్వహించిన సామ్ జామ్ టాక్ షో మంచి ఆదరణ పొందింది. సినీ ప్రముఖులతో సరదాగా అన్ని విషయాలు మాట్లాడిన ఆ షోకు తమన్నా కూడా గెస్ట్ గా వచ్చారు. ఆ ఎపిసోడ్ లో సమంత అడిగిన ప్రశ్నలకు ఆమె ఓపెన్ గానే సమాధానాలు ఇచ్చారు. అందులో భాగంగా ఎవరైనా సెలబ్రిటీ సోషల్ మీడియా అకౌంట్ ను టేకోవర్ చేసుకునే అవకాశం వస్తే ఎవరిని ఎంచుకుంటారని సమంత ప్రశ్నించారు.! దీనికి తమన్నా వెంటనే మహేష్ బాబు పేరు చెప్పారు. ఆయన ఎక్స్ అకౌంట్ ను టేకోవర్ చేయాలని అనుకుంటున్నానని చెప్పి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహేష్ బాబు వ్యక్తిగత జీవితంలో చాలా ప్రైవేట్ గా ఉంటారని.. ఆయనతో దగ్గరగా పని చేసిన వారికి అది బాగా తెలుసని తమన్నా అన్నారు. కానీ సోషల్ మీడియాలో మాత్రం చాలా కాన్ఫిడెంట్ గా, క్యాండిడ్ గా పోస్టులు పెడుతుంటారని చెప్పారు. ముఖ్యంగా కుటుంబంతో గడిపిన క్షణాలు, ట్రావెల్ ఫోటోలు, త్రోబ్యాక్ పిక్స్ అభిమానులను ఆకట్టుకుంటాయని ఆమె అభిప్రాయపడ్డారు. అప్పట్లో చేసిన ఆ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతుండటంతో మహేష్ ఫ్యాన్స్ ఆ వీడియోను పెద్ద ఎత్తున షేర్ చేస్తున్నారు. మహేష్ సోషల్ మీడియా స్టైల్ గురించి చాలామంది సెలబ్రిటీలు కూడా ప్రశంసించిన సందర్భాలు ఉన్నాయి. సినిమా అప్డేట్స్ తోపాటు కుటుంబానికి సంబంధించిన ఫొటోలు, పిల్లలతో గడిపే క్షణాలు, భార్య నమ్రతతో ట్రిప్స్ వంటి పోస్టులు ఆయన అకౌంట్లలో కనిపిస్తుంటాయి. అందుకే మహేష్ కు సోషల్ మీడియాకు స్పెషల్ ఫ్యాన్ బేస్ ఏర్పడింది. ఇక సినిమాల విషయానికొస్తే.. మహేష్ బాబు, సమంత కాంబినేషన్ కు ప్రత్యేక క్రేజ్ ఉంది. దూకుడు, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, బ్రహ్మోత్సవం చిత్రాల్లో వీరిద్దరూ కలిసి నటించారు. ముఖ్యంగా దూకుడులో వీరి కెమిస్ట్రీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. కుటుంబ కథా నేపథ్యంతో వచ్చిన సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు కూడా మంచి విజయాన్ని అందుకుంది. మరోవైపు మహేష్ బాబు, తమన్నా కలిసి ఆగడు సినిమాలో నటించారు. శ్రీను వైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన ఆ యాక్షన్ ఎంటర్టైనర్ లో ఇద్దరి జోడీకి మంచి గుర్తింపు లభించింది. తమన్నా గ్లామర్, మహేష్ స్టైల్ ప్రత్యేక ఆకర్షణగా మారాయి. అదే సమయంలో సామ్ జామ్ షో విషయానికి వస్తే.. సమంత హోస్టింగ్ కు కూడా అప్పట్లో మంచి రెస్పాన్స్ వచ్చింది. సెలబ్రిటీలతో ఫన్నీ కన్వర్జేషన్స్, వ్యక్తిగత విషయాలపై ఆసక్తికర ప్రశ్నలు షోకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అందులో సమంత, తమన్నా కలిసి చేసిన సందడి ఇప్పటికీ అభిమానులకు గుర్తుండిపోయే ఎపిసోడ్స్ లో ఒకటి!మహేష్ సోషల్ మీడియా..

తమన్నా అలా ప్లాన్ చేసిందేంటి? ఇందులో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా చేసిన కామెంట్స్ మరోసారి నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. స్టార్ హీరోల వ్యక్తిగత జీవితం గురించి అభిమానుల్లో ఎప్పుడూ ఆసక్తి ఉంటుంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఎవరెంత యాక్టివ్ గా ఉంటారు.. ఎలాంటి పోస్టులు పెడతారనే విషయాలు తరచూ చర్చకు వస్తుంటాయి. అలాంటి సమయంలో ఇప్పుడు ఒక త్రో బ్యాక్ వీడియో మళ్లీ వైరల్ అవుతోంది. ఇందులో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా చేసిన కామెంట్స్ మరోసారి నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. కొన్నేళ్ల క్రితం ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహాలో స్టార్ హీరోయిన్ సమంత హోస్ట్ గా నిర్వహించిన సామ్ జామ్ టాక్ షో మంచి ఆదరణ పొందింది. సినీ ప్రముఖులతో సరదాగా అన్ని విషయాలు మాట్లాడిన ఆ షోకు తమన్నా కూడా గెస్ట్ గా వచ్చారు. ఆ ఎపిసోడ్ లో సమంత అడిగిన ప్రశ్నలకు ఆమె ఓపెన్ గానే సమాధానాలు ఇచ్చారు. అందులో భాగంగా ఎవరైనా సెలబ్రిటీ సోషల్ మీడియా అకౌంట్ ను టేకోవర్ చేసుకునే అవకాశం వస్తే ఎవరిని ఎంచుకుంటారని సమంత ప్రశ్నించారు.!



Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555